ప్రకాశం జిల్లా తేది: 23.07.2025

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తూ, అమాయక ప్రజల బ్యాంక్ ఖాతా వివరాలను ఇతర దేశాలకు పంపుతున్న ముఠాను అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు**

**కేసును ఛేధించడంలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

క్రైమ్ నెంబర్:CRNO 434/2025 U/S 61(2)318(2)336(3)340(2)338 R/W 3(5) BNS ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్.

నేరం జరిగిన తేది, ప్రదేశం: తేదీ.09.07.2025 కి ముందు పీర్లమన్యం & అరుణోదయ కాలనీ, పేర్నమిట్ట వద్ద, సంతనూతలపాడు మండలం.

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లు నిర్వహిస్తూ అమాయక ప్రజల బ్యాంక్ అకౌంట్ లు ఇతర దేశాలకు పంపుతున్న ముఠాను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలను వెల్లడించారు.

*ముద్దాయిలు:*1.షేక్ నాయబ్ రసూల్ S/O కరిముల్లా 32 సం, కులము దూదేకుల R/O G.R కాలనీ, లింగారెడ్డి అపార్ట్మెంట్స్ ఎదురు, పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలము.

2 అరుసుమళ్ళ ప్రణీత్ కుమార్ @ ప్రణీత్ S/O కోటి రత్న లక్ష్మీ వరప్రసాద్ 32 సం, కులము కమ్మ R /O 9 ఫేస్ కూకట్ పల్లి, హైదరాబాద్.

3. సయ్యద్ షహిజాద్ అలీ S/O గౌస్ బాషా 25 సం,కులము ముస్లిం R/O పోలేరమ్మ టెంపుల్ పక్కన ఉదయగిరి, నెల్లూరు జిల్లా.

4. సింగన బోయిన చైతన్య @ చైతన్య కుమార్ S/O చెన్న మోహన్ రావు 25 సం,కులము ముత్తరాసి N /O దుర్గంపల్లి గ్రామం, ఉదయగిరి మండలము, నెల్లూరు జిల్లా. ప్రస్తుతము వనం తోపు వద్ద B.V. నగర్, నెల్లూరు

అరెస్ట్: తేదీ.23.07.2025 న ఉదయము 07.30 గంటలకు ఒంగోలు మండలము ముక్తినుతల పాడు గ్రామం వెళ్ళు ఎంట్రన్స్ వద్ద అరెస్ట్ చేయడము అయినది.

5.షేక్ ఖాదరున్నిస్సా @ మస్తానమ్మ W /O కరిముల్లా 50 సం, కులము దూదేకుల R/O G.R కాలనీ, లింగారెడ్డి అపార్ట్మెంట్స్ ఎదురు, పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలము,

6.షేక్ అయేషా W /O షరీఫ్ 30 సం, కులము ముస్లిం R /O 3rd లైన్, పీర్లమన్యం, పేర్నమిట్ట వద్ద, సంతనూతలపాడు మండలం.

అరెస్ట్: తేదీ.23.07.2025 న ఉదయము 09.15 గంటలకు ఒంగోలు కర్నూల్ రోడ్ లోని పాలకేంద్రం వద్ద అరెస్ట్ చేయడము అయినది.

పలు ఏటీఎం కార్డులు, బ్యాంకు పాసు బుక్ లను స్వాధీనం చేసుకున్నారు.

ముద్దాయిలు నేరపూరిత మరియు నేరం చేసిన విధానము:

ఈ కేసులో ఉదయగిరికి చెందిన షేక్ యాసిన్ (ప్రస్తుతము హైదరాబాద్) ఉంటున్న వ్యక్తి విదేశాల్లో ఉంటూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నటువంటి వైట్, జిమ్మీ, మౌనిక కలసి పైన తెల్పిన ముద్దాయిలు మరి కొంతమందితో టెలిగ్రామ్ లో పరిచయాలు ఏర్పడగా ఇండియాలో కూడా ఈ ఆన్లైన్ బ్యాటింగ్ యాప్ లలో ఎక్కువ మంది గేమ్స్ ఆడుతున్నారని, కావున దీనికి సంబంధించి మనీ ట్రాన్స్ఫర్ గురించి అనేక బ్యాంకు ఖాతాలు అవసరం ఉండటం వలన షేక్ యాసిన్ , జిమ్మీ, వైట్, మౌనిక మరియు కొంతమందితో టెలిగ్రామ్ యాప్ ద్వారా నెల్లూరుకు చెందినటువంటి శ్యామ్ హైదరాబాదులో ఉన్నటువంటి ప్రణీత్ మరి కొంతమందిని ఆ టెలిగ్రామ్ యాప్ లో యాడ్ చేసుకొని, ఎవరైనా సేవింగ్ అకౌంట్ తమకు ఇస్తే దానికి గాను సేవింగ్ అకౌంట్ కి 25,000/- రూపాయలు, అదే కరెంట్ అకౌంట్ కనుక ఓపెన్ చేసి వాటి తాలూకా సిమ్ కార్డ్ డెబిట్ కార్డు మరియు బ్యాంకు బుక్కు వాళ్లకు ఇస్తే 45,000/- రూపాయలు ఇస్తామని, టెలిగ్రామ్ గ్రూపులో అతను చెప్పగా, దానికి ఆకర్షితులై ప్రణీత్ తన ఫ్రెండ్ అయినటువంటి ఒంగోలుకు చెందిన నాయబ్ రసూల్ తో ఈ విషయాన్ని చెప్పగా నాయబ్ రసూల్ తన తల్లి మస్తానమ్మ మరియు పీర్లమన్యంలో ఆయా గా పనిచేస్తున్న ఆయేషాతో పీర్లమాన్యంలోని కొంతమందితో కర్ణాటక బ్యాంక్,IOB,ఫెడరల్ బ్యాంక్ లలో సేవింగ్ మరియు కరెంట్ అకౌంట్ లు ఓపెన్ చేయించి ఒక్కొక్క సేవింగ్ అకౌంట్ కు 6000/- రూపాయలు, అదే కరెంట్ అకౌంట్ కి 10,000/- రూపాయలు చొప్పున వారికి ఇచ్చి వారి వద్ద ఉన్నటువంటి సేవింగ్ ఖాతా మరియు కరెంటు ఖాతా యొక్క సిమ్ కార్డ్, ఏటీఎం కార్డ్ మరియు బ్యాంకు బుక్ లను వారు తీసుకున్నారు.

ఆ తర్వాత వాటి అన్నింటిని నాయబ్ రసూల్ హైదరాబాదులో ఉంటున్న ప్రణీత్ కు కొరియర్ చేయగా, వాటిని అజయ్ మరియు విజయ్ లు ప్రణీత్ కు ఇచ్చేవారు, దీనికి గాను నాయబ్ రసూల్ కు ఒక సేవింగ్ అకౌంట్ కు 15,000/- రూపాయలు ఒక కరెంట్ అకౌంట్ కు 25 వేల రూపాయలు నాయబ్ రసూల్ కు ఇచ్చినాడు. తర్వాత ప్రణీత్ ఆ అకౌంట్ల కిట్లు ను ఉదయగిరి కి చెందిన షేక్ యాసిన్ మరియు నెల్లూరు కి చెందిన శ్యామ్ ఆదేశాల మేరకు నెల్లూరు లో ఉంటున్న చైతన్యకు కొరియర్ చేసినాడు. అందుకు గాను షేక్ యాసిన్ మరియు శ్యాం లు ప్రణీత్ కు ఒక సేవింగ్ అకౌంట్ కు 25,000/- రూపాయలు మరియు ఒక కరెంట్ అకౌంట్ కు 45,000/- వేల రూపాయలు చొప్పున ఇచ్చేవారు.

నెల్లూరుకు వెళ్లినటువంటి ఈ కిట్లను చైతన్య రిసీవ్ చేసుకొని వాటిని ఉదయగిరి కి చెందినటువంటి రబ్బు మరియు షహిజాద్ అలీ కు పంపేవాడు. అందుకు గాను చైతన్య కు షేక్ యాసిన్ నెలకు 15,000/- రూపాయలు ఇచ్చేవాడు. ఈ సిమ్ కార్డులు తీసుకొన్న రబ్బు మరియు షహిజాద్ అలీ TELEGRAM యాప్ లో శ్యామ్,జిమ్మీ, వైట్,షేక్ యాసిన్ ఆదేశాల మేరకు ఉదయగిరిలో నెట్ బ్యాంకింగ్ యాక్టివేట్ చేసి వాటి స్క్రీన్ షాట్ లను మరలా అదే టెలిగ్రామ్ గ్రూపులో పోస్ట్ చేసేవాడు. ఈ కేసులో 27 అకౌంట్ లో గుర్తించి ఫ్రీజ్ చేయటం జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ

గారు ప్రజలు ఎవ్వరు కుడా తమ బ్యాంకు ఖాతా వివరాలను ఎవ్వరికీ ఇవ్వకూడడని, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటీపీ నెంబర్ చెప్పకూడదని, అనవసరమైన లింక్స్ క్లిక్ చేయకూడదని అలా తెలియపరిచిన యెడల వాటిపై సైబర్ నేరాలు చేసే అవకాశం ఉన్నదని ప్రజలకు తగు సూచనలు చేసినారు. ఈ కేసులో అజయ్, విజయ్ శ్యామ్, రబ్బు,విజయ్,జిమ్మీ, వైట్,మౌనికా,షేక్ యాసిన్ లను త్వరలో పట్టుకొంటామన్నారు.

ఈ కేసును ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ శ్రీ *A.R* దామోదర్ *IPS* గారు, ఒంగోలు *DSP R.* శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఒంగోలు తాలుకా *CI* విజయ కృష్ణ, *IT CORE CI V.*సూర్యనారాయణ పర్యవేక్షణలో దర్యాప్తు అధికారి *B .*ఫణి భూషణ్, *IT CORE RSI* భరత్ గారి సహకారంతో దర్యాప్తు కొనసాగించి తేది: *23.07.2025* న అరెస్ట్ చేయటం జరిగింది.

ఒంగోలు *DSP R.* శ్రీనివాసరావు, ఒంగోలు తాలుకా *CI* విజయ కృష్ణ, *IT CORE CI V.*సూర్యనారాయణ, ఒంగోలు తాలుకా ఎస్.ఐ *B .*ఫణి భూషణ్, *IT CORE RSI* భరత్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించినారు.









